తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation
ఆదివారం | జూన్ | 23 | 2024



## ప్రకృతి వ్యవసాయం మానవాళికి ఒక వరం





**ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ చంద్రశేఖర్**

**దేవనకొండ, జూన్ 22 (పీపుల్స్ మోటివేషన్):-**

కర్నూలు జిల్లా దేవనకొండ మండలం కప్పట్రాళ్ల యూనిట్ కప్పట్రాళ్ల గ్రామం నందు ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం మానవాళికి ఒక వరం లాంటిది ప్రకృతి వ్యవసాయం పాటించడం వలన ఆర్థికంగా రైతుకు మేలు జరుగుతూ మొత్తం సమాజానికి ఆరోగ్యకరమైన ఆహారం అందుతుందని కాబట్టి ప్రతి ఒక్క రైతు కూడా ప్రకృతి వ్యవసాయం వైపు మల్లాలని రైతులకు తెలిపారు.అంతకుముందు డిఆర్పియం మోడల్ మరియు రైతు రంగస్వామి పొలంలో పలు రకాల పంటలు మరియు ప్రకాష్ గౌడ్ ఏటీఎం మోడల్ విజిట్ చేసి తరువాత రైతులకు చూపించి ఈ విధంగా పలు రకాల పంటలు వేసుకోవడం వలన తెగుళ్లు తగ్గి పంట దిగుబడి పెరిగి రైతుకు అధిక ఆదాయం వస్తుంది అని తెలిపారు.ప్రకృతి వ్యవసాయం చేయడం వలన భూమి సారవంతమై భూమిలో పొరల లోపల హ్యూమస్ తయారై వర్షాలు పడినప్పుడు వర్షపు నీరు భూమిలోనికి ఇంకి వర్షం తక్కువైనా మంచి దిగుబడులు రైతుకు రావడానికి అవకాశం ఉంది అంతేకాక విపరీతమైన పురుగుమందులు వాడడం వలన ఫర్టిలైజర్స్ వాడటం వలన విపరీతమైన అనారోగ్యాలకు కారణం అవుతున్నారు కాబట్టి ప్రతి ఒక్కరూ కొద్దికొద్దిగా మార్పు చెంది మన ఆహారం మనమే పండించుకొనకపోతే విపత్కరమైన సమస్యలు తలెత్తుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్. చంద్రశేఖర్ ఎన్ఎఫ్ఏ. బుజ్జేశ్వరుడు యం. టి సుధాకర్ మోడల్ మేకర్. రంగస్వామి ఎల్ వన్ . హుస్సేన్ ఎల్ టు. జంగం. వీర శేఖర్ ఐ సి ఆర్ పి లు. బ్రహ్మయ్య ఆచారి, సత్యనారాయణ, సురేంద్ర, రాముడు, కె.రాజేశ్వరమ్మ మరియు రైతులు పాల్గొన్నారు.

## యోగ సాధనతో ఆరోగ్యకరమైన జీవితం





**దేవనకొండ, జూన్ 22 (పీపుల్స్ మోటివేషన్):-**

మండల కేంద్రమైన దేవనకొండ ఎఫ్ ఆర్ హై స్కూల్ నందు ఈరోజు యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలికలకు యోగాసనాలు నిర్వహించినట్లు జిల్లా యోగ ప్రముఖ అనురాధ తెలిపారు. శనివారం నాడు బాలబాలికులకు యోగాసనాలు ఆమె నేర్పించారు. మానవ జీవితము సవ్యంగా జరగాలంటే యోగాసనాలు మనము పాటించాలని జిల్లా యోగ ప్రముఖ అనురాధ గారు తెలిపారు. దినచర్యలో భాగంగా మనందరం యోగం చేయటం వల్ల మనం ఆరోగ్యంగా ఉంటామని ఆరోగ్యమే మహాభాగ్యమని ఆమె అన్నారు. ప్రతిరోజు మనమందరము కూడా యోగా చేయాలని ఆమె చెప్పారు. మనమందరము మిత ఆహారము తీసుకోవాలని,మిత నిద్ర చేయాలని,బ్రాహ్మి సమయంలో ధ్యానము, యోగము పాటించడం వల్ల మన సమస్యలకు పరిష్కార మార్గము కూడా తెలుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కె శంకరమ్మ సనాతన ధర్మ కార్యకర్తలు మల్లికార్జునరెడ్డి, శ్రీనివాసులు, గోవిందరాజుల స్వామి, ఎఫ్ఆర్ హైస్కూల్ కరస్పాండెంట్ రఘునాథ్,రిటైర్డ్ హెచ్ఎం ఉచ్చేరప్ప, ధనుంజయులు శ్రావణి మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతిపై వెళుతున్న వెంకటేష్ కు సన్మానం చేసిన ఎమ్మార్వో లక్ష్మి సిబ్బంది



**పెబ్బేరు, జూన్ 22 (పీపుల్స్ మోటివేషన్) :**

పెబ్బేరుమండలం తహసీల్దార్ కార్యాలయంలో గత కొంతకాలంగా పనిచేస్తున్న మందడి వెంకటేష్ ను ఘనంగా సన్మానించడం జరిగింది కొత్తకోట గ్రామానికి చెందిన. మందడి వెంకటేష్ పెబ్బేరు తహసిల్దార్ కార్యాలయంలో 2018 సంవత్సరం నుంచి జూన్ 2024 వరకు ఆఫీస్ సబ్ ఆర్డినెట్ గా పనిచేశారు ఈ సందర్భంగా మందడి వెంకటేష్ కు వనపర్తి జిల్లా చిన్నంబాయి మండలం జూనియర్ అసిస్టెంట్ గా ప్రమోషన్ రాగ పదోన్నతి పై చిన్నంబావి మండలం వెళుతున్న సందర్భంగా పెబ్బేరు తాసిల్దార్ కార్యాలయం నందు తహసిల్దార్ లక్ష్మీ ఆధ్వర్యంలో మందడి వెంకటేష్ ను పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమం లో డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మి కాంత్ ఆర్ ఐ రాఘవేంద్ర జూనియర్ అసిస్టెంట్స్ శ్రీను, మదన్మోహన్, కృష్ణా, మురళి, సురేష్, పరమేష్, వంశీ వెంకటయ్య సుదర్శన్ మహేశ్వరీ తదితరులు పాల్గొని పూలమాలలతో ఘనంగా సన్మానించడం జరిగింది.

## వ్యవసాయంపై జాగ్రత్తలు తీసుకునే పోషకాలపై రైతులకు అవగాహన సదస్సు




**సమగ్ర పోషక యాజమాన్యంతో సుస్థిర వ్యవసాయం**
**మదనాపురం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో శాస్త్రవేత్త డాక్టర్ భవాని**

**పెబ్బేరు, జూన్ 22 (పీపుల్స్ మోటివేషన్):-**

పెబ్బేరు మండల పరిధిలో శనివారం,రైతులు వ్యవసాయ సాగులో సమగ్రమైన పోషక యాజమాన్య చర్యలు చేపట్టడంతో మంచి దిగుబడులు పొందవచ్చని కృషి విజ్ఞాన కేంద్రం మదనాపురం శాస్త్రవేత్త డాక్టర్ భవాని అన్నారు. గుమ్మడం క్లస్టర్ రైతు వేదికలో గుమ్మడము, తిప్పాయిపల్లి, అయ్యవారిపల్లి రైతులకు వానాకాలం పంటలపై రైతుల అవలంబించవలసిన యాజమాన్య పద్ధతులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అర్థమయ్యే సులభమైన రీతిలో అవగాహన కల్పించడం జరిగింది. ముఖ్యంగా భూసార పరీక్ష, వరి నార్లలో తీసుకోవలసిన జాగ్రత్తలు, పైరుకు అందించాల్సిన సమగ్రమైనటువంటి పోషక యాజమాన్య పద్ధతులపై విస్తృత స్థాయిలో రైతులకు అవగాహన కల్పించడం తో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఏఈఓతో పాటు, ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ప్రతినిధి గోవర్ధన్, రైతులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యాలయాన్ని కూల్చడం చాలా బాధాకరం: చల్లా విక్రాంత్ రెడ్డి


**నంద్యాల, జూన్ 22 (పీపుల్స్ మోటివేషన్):-**



రాష్ట్రంలో వైసీపీ కార్యాలయాన్ని కూల్చడం చాలా బాధాకరమైన విషయం అని అవుకు మండలం వైసీపీ యువ నాయకుడు చల్లా విక్రాంత్ రెడ్డి శనివారం పత్రికా విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ నాయకులను కార్యకర్తలను ఇబ్బందులు పెట్టిన ఎన్ని బిల్డింగులు కూల్చిన నిరంతరం ప్రజల కోసం పోరాడుతూనే ఉంటామని ఆయన పేర్కొన్నారు.

## ఎన్‌డిఏ కూటమి ఎమ్మెల్యేలు ప్రమాణస్వీకారం చేయడం చాలా సంతోషం

**దేవనకొండ మండల బిజేపి అధ్యక్షుడు బోద రవికుమార్**



**దేవనకొండ, జూన్ 22 (పీపుల్స్ మోటివేషన్):-**

దేవనకొండ ప్రజలకు మరియు ఎన్‌డిఏ కూటమి నాయకులకు మరియు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు కూటమి విజయనికి ఎన్‌డిఏ కుటుంబ సభ్యులు శక్తి కి మించి కృషిచేయడం జరిగింది. కావున ప్రతి ఒక్కరికీ దన్యవాదాలు తెలుపుతున్నాము. ఎన్‌డిఏ కూటమి పరంగా బిజేపి కి ప్రత్యేకమైన స్థానం వుంది దేవనకొండ మండల బిజేపి నాయకులు ,కార్యకర్తలు ఎన్‌డిఏ కూటమి లో భాగంగా మనం కూడా ఇంకా ఎక్కువగా కష్ట పడి మన మండలం లో బిజేపి కి ప్రత్యక స్థానం కల్పించుకోవాలని కొరడమైనది. గత ప్రభుత్వం చేసిన తప్పులను దృష్టి లో వుంచుకొని మరి ఆ తప్పులను ఎన్‌డిఏ కూటమి చేయదని శత్రువుని కూడా ప్రేమించే న్యాయపాలన చేశారని వారి నోటనుండి వచ్చే విదంగా పాలన అందిస్తుంది అని చెప్పడం లో ఎటువంటి సందేహం లేదు అని కూటమి తరపున తెలపడమైంది అలాగే ప్రభుత్వ అధికారులు కూడా ప్రతి ఒక్కరు మండల నివాసి మెప్పు పొందేలా మీ యొక్క అధికారాలను అందించాలని కొరడమైనది. మీ అధికారాలను దుర్విని యోగం చేయరాదని ప్రతి ఒక్క మండల ప్రభుత్వ అధికారులను విన్నవించుకుంటునాము. ఈ రోజు మన ఎన్‌డిఏ కూటమి ఎంఎల్ఏ లు ప్రమాణస్వీకారం చేయడం చాలా సంతోషంగా వుంది బీ దేవనకొండ మండల బిజేపి అధ్యక్షుడు బోద రవికుమార్ దేవనకొండ ప్రజలకు మరియు ఎన్‌డిఏ కూటమి నాయకులకు మరియు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు కూటమి విజయనికి ఎన్‌డిఏ కుటుంబ సభ్యులు శక్తికి మించి కృషిచేయడం జరిగింది కావున ప్రతి ఒక్కరికీ దన్యవాదాలు తెలుపుతున్నాము. ఎన్‌డిఏ కూటమి పరంగా బిజేపి కి ప్రత్యేకమైన స్థానం వుంది దేవనకొండ మండల బిజేపి నాయకులు, కార్యకర్తలు ఎన్‌డిఏ కూటమి లో భాగంగా మనం కూడా ఇంకా ఎక్కువగా కష్ట పడి మన మండలంలో బిజేపికి ప్రత్యక స్థానం కల్పించుకోవాలని కొరడమైనది . గత ప్రభుత్వం చేసిన తప్పులను దృష్టి లో వుంచుకొని మరి ఆ తప్పులను ఎన్‌డిఏ కూటమి చేయదని శత్రువుని కూడా ప్రేమించే న్యాయపాలన చేశారని వారి నోటనుండి వచ్చే విదంగా పాలన అందిస్తుంది అని చెప్పడం లో ఎటువంటి సందేహం లేదు అని కూటమి తరపున తెలపడమైంది అలాగే ప్రభుత్వ అధికారులు కూడా ప్రతి ఒక్కరు మండల నివాసి మెప్పు పొందేలా మీ యొక్క అధికారాలను అందించాలని కొరడమైనది మీ అధికారాలను దుర్విని యోగం చేయరాదని ప్రతి ఒక్క మండల ప్రభుత్వ అధికారులను విన్నవించుకుంటున్నాం.

## కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేత

**అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు**

**పెబ్బేరు, జూన్ 22 (పీపుల్స్ మోటివేషన్):-**



పెబ్బేరు మున్సిపల్ పట్టణంలో ఎంపీ డీవో కార్యాలయం నందు శనివారం ఎక్సైజ్,పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,40 మంది లబ్ధిదారులకు వారి చేతుల మీద చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా,ప్రతి పేదవారికి, ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో లక్ష్మి, ఆరై రాఘవేంద్రరావు, మున్సిపల్ చైర్ పర్సన్ కరుణశ్రీ,జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ అదేవిధంగా మహిళల లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది. సూగురు గ్రామంలో అంబేద్కర్ కాంస్య విగ్రహం ఆవిష్కరణ, వెంకటాపురానికి వెళ్లే రహదారి 44వ రహదారి నుండి హై లెవెల్ వంతెన ప్రారంభోత్సవం చేయడం జరిగింది. పలు అభివృద్ధి కార్యక్రమంలో మంత్రి ఎమ్మెల్యే పాల్గొన్నారు.

